మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :159 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 05-11-2024 పేజీలు :4 వెల : 2రూ


## బీసీ కుల గణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు..

## ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ వెంకటేశ్వరరావు






**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రిటైర్డ్ ఐఏఎస్ వెంకటేశ్వరరావు..ఈ కమిషన్‌కు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నెల రోజుల్లోగా దీనిపై నివేదిక అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది..ప్రభుత్వం. హైకోర్టు ఆదేశాల మేరకే కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన.. ఈ నెల 6నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు..ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్‌కు..చైర్మన్‌తో పాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. నిబంధనల ప్రకారం కుల గణన చేసే అధికారాలు ఈ కమిషన్‌కు మాత్రమే ఉంటాయి.కులగణనపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి..రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కోర్టు తీర్పులను అనుసరించాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని చెప్పారు. మరోవైపు రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో ఈ సర్వే ఆధారంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు..టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. తెలంగాణలో సమగ్ర కుల గణనకు బుధవారం నుండి ప్రారంభం కానుంది. ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో.. కులాలవారీ జనాభాను కూడా లెక్కిస్తారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం దీని ఉద్దేశం.. మరోవైపు సమగ్ర కులగణన నేపథ్యంలో మంగళవారం తెలంగాణకు రానున్నారు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే. సమగ్ర కులగణనపై వివిధ వర్గాల అభిప్రాయాలను వీరు తీసుకుంటారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా: ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు.మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావు

## అరెస్ట్...



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 4: మాజీ సర్పంచ్‌ల నిరసనకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి హరీష్‌రావునుపోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ సర్పంచ్‌లకు మద్దతుగా తిరుమలగిరి రోడ్డుపై మాజీ మంత్రితో పాటు బీఆర్ఎస్ నాయులు నిరసనకు దిగారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని హరీష్‌తో పాటు గులాబీ పార్టీ నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించి హరీష్‌రావు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్‌నులను అరెస్టులు చేసి నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అర్ధరాత్రి పూట దొంగలను, టెర్రరిస్టులను అరెస్టు చేసినట్లు మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. సర్పంచ్‌ల మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని.. అప్పులు చేసి, భార్య పిల్లల మీద బంగారం అమ్మి పనులు చేశారన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగితే ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఉత్తమమైన గ్రామాలకు తెలంగాణ కేరాఆఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. ప్రధాని అవార్డులు, పంచాయతీ అవార్డులు సాధించిందంటే సర్పంచ్‌ల పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. మంచి పనులు చేసిన సర్పంచ్‌లకు ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిక్ష వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పాదయాత్రకు సిద్ధమైన తెలంగాణ సీఎం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 4: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పాదయాత్ర చేసేందుకు సీఎం సిద్ధమయ్యారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు సీఎం రేవంత్. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ కానుంది. ఈ నెల 8న కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం వైటీడీఏ జిల్లా అధికారులతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్ర చేయనున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నారు సీఎం. తరువాత మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షించనున్నారు.

## మాజీ సర్పంచులకు భారీ ఊరట.



తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపించామని.. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు నిధులు మంజూరు చేయకపోవటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ మాజీ సర్పంచులంతా నిరసన బాట పట్టారు. 2లో

## కెనడాలో హిందూ దేవాలయంపై దాడి..



**నమస్తే హైదరాబాద్ :** కెనడాలో ఖలిస్తాన్ వాదుల అరాచకానికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయంపై దాడి చేశారు.. దాడి చేసిన వారి చేతుల్లో ఖలిస్థాన్ జెండాలు సైతం ఉన్నాయి. ఆలయంలో ఉన్న వారిపై కర్రలతో దాడి చేశారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా ఈ ఘటనను ఖండించారు. అయితే ఈ ఘటనపై కెనడాలోని భారత హైకమిషన్ వివరణ ఇచ్చింది. టొరంటో సమీపంలోని బ్రాంప్టన్‌లోని హిందూ సభ మందిర్‌తో కలిసి ఏర్పాటు చేసిన కాన్సులేట్ క్యాంప్ బయట ఈ దాడి జరిగింది. ఈవెంట్‌ల కోసం రక్షణ కల్పించాలని భారత ఎంబసీ అభ్యర్థించింది. ఇది సాధారణ కాన్సులర్ ఫంక్షన్ అని, ఖలిస్తాన్ వేర్పాటువాదులు దాడి చేయడం దారుణమని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. కెనడాలోని హిందూ దేవాలయంపై జరిగిన దాడిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి హింసాత్మక చర్యలు భారతదేశ నిర్ణయాన్ని ఎప్పటికీ బలహీనపరచవు. కెనడియన్ ప్రభుత్వం న్యాయాన్ని నిర్ధారిస్తుంది.. చట్ట నియమాన్ని సమర్థిస్తుందని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "కెనడాలోని హిందూ దేవాలయంపై ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. మన దౌత్యవేత్తలను బెదిరించేందుకు పిరికిపంద ప్రయత్నాలు.. ఇటువంటి హింసాత్మక చర్యలు భారతదేశ నిర్ణయాన్ని ఎప్పటికీ బలహీనపరచవు. కెనడియన్ ప్రభుత్వం న్యాయాన్ని నిర్ధారిస్తుంది .. చట్ట నియమాన్ని సమర్థిస్తుందని మేము ఆశిస్తున్నాము." %-% ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## ఉత్తరఖాండ్‌లో ఘోర ప్రమాదం.

**నమస్తే హైదరాబాద్ :** ఉత్తరాఖండ్‌లోని అల్మోరాలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణీకులతో వెళ్తోన్న బస్సు కాలువలో పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35 మందికి పైగా ప్రయాణిస్తున్నట్లు సమాచారం.ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. బాటసారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను సంఘటనా స్థలానికి రప్పించామని ఓ అధికారి తెలిపారు. క్షతగాత్రులను బస్సులో నుంచి బయటకు తీస్తున్నారు. ఘటనా స్థలానికి అంబులెన్స్ కూడా చేరుకుంది.అల్మోరాలోని మార్చుల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. బస్సు కినాత్ నుంచి రాంనగర్ కు వెళ్తోంది. ఈ బస్సులో నైనిదండాకు, కినాత్‌కు చెందిన ప్రయాణికులు ఉన్నారు. యూజర్ల కంపెనీకి చెందిన బస్సు ప్రమాదానికి గురైందని ఓ అధికారి తెలిపారు. సరద్ బ్యాండ్ సమీపంలో బస్సు నదిలో పడిపోయింది. మృతుల సంఖ్య 15కు పైగా ఉండొచ్చు.

## తెలంగాణలో బస్సు టికెట్ ఛార్జీలు పెంపు..




2లో

# మాజీ సర్పంచులకు భారీ ఊరట.

మాజీ సర్పంచుల ఆందోళనలకు బీఆర్ఎస్ నేతలు కూడా మద్దతుగా నిలిచారు. మాజీ మంత్రి హరీష్ రావు సహా నేతలంతా మాజీ సర్పంచుల ఆందోళనల్లో పాల్గొన్నారు. కాగా.. ఈ నేపథ్యంలోనే.. మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ సర్పంచులకు భారీ ఊరట కలిగించే మాట వినిపించారు. గాంధీ భవన్?లో మీడియాతో చిట్?చాట్ నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. మాజీ సర్పంచులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. సర్పంచులకు తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసని.. కొంచెం ఓపిక పడితే మార్చి నెలాఖరులోగా బకాయిలన్ని చెల్లిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్న మంత్రి పొన్నం.. పొలిటికల్ పార్టీల ట్రాప్?లో పడొద్దని సూచించారు.

# తెలంగాణలో బస్సు టికెట్ ఛార్జీలు పెంపు..

తెలంగాణలో బస్సు టికెట్ ధరలను పెంచిందని జరుగుతున్న ప్రచారంపై టీజీఎస్ ఆర్టీసీ స్పందించింది. బస్సు టికెట్ ఛార్జీల పెంపు విషయంపై క్లారిటీ ఇస్తూ టీజీఎస్ ఆర్టీసీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఛార్జీలు పెంచినట్టుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తమవని టీజీఎస్ ఆర్టీసీ కొట్టిపారేసింది. రెగ్యూలర్ సర్వీస్‌లకు సాధారణ ఛార్జీలే అమల్లో ఉన్నాయని స్పష్టం చేసింది. దీపావళి తిరుగు ప్రయాణ రద్దీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఛార్జీలను సంస్థ సవరించింది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోందని తెలిపింది. అయితే.. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఆ బస్సులు ఖాళీగా వెళ్తుంటాయని... ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసినట్టు వివరించింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చిందని.. ఇది గత 21 ఏళ్లుగా అనవాయితీగా వస్తోన్న ప్రక్రియ అని టీజీఎస్ ఆర్టీసీ పేర్కొంది. దీపావళి పండుగ సమయంలో రెగ్యులర్ సర్వీసుల ద్వారానే ప్రయాణికులను సొంతూళ్లకు చేర్చినట్టు ఆర్టీసీ స్పష్టం చేసింది. కానీ తిరుగు ప్రయాణంలో మాత్రం కరీంనగర్, వరంగల్, ఖమ్మం, తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కి రద్దీ ఎక్కువగా ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆది, సోమవారం నాడు రద్దీకి అనుగుణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించినట్టు పేర్కొంది. ఆదివారం రోజు కరీంనగర్ రీజియన్ నుంచి 127, రంగారెడ్డి నుంచి 105, వరంగల్ నుంచి 66, ఆదిలాబాద్ నుంచి 16 మొత్తంగా 360 ప్రత్యేక బస్సులను హైదరాబాద్‌కు సంస్థ నడిపినట్టు పేర్కొంది.

# పార్థివ దేహానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 4) మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బెల్లంకొండ నరసింహ సోమవారం అనారోగ్యంతో మరణించగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, దేవదాయ శాఖ అధ్యక్షులు లక్ష్మీకాంత్, మాజి గ్రామ శాఖ అధ్యక్షులు కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు జాన్ వెస్లీ, రవి, కల్లెట్లపల్లి రమేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 4: తుంగతుర్తి నియోజకవర్గం లోని నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామానికి చెందిన డి అనుష తండ్రి ఎల్లయ్య ఇటీవల వెలువరించిన ఎంసెట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సంపాదించిన సందర్భంగా వారికి తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామెల్ అనుష కి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మంచిగా చదువుకొని డాక్టర్ గా తిరిగి రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అనూష కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో సోమవారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే తుంగతుర్తి నియోజకవర్గంలో పాటు తిరుమలగిరి మండలాన్ని జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శా యశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు ఇటీవల కాలంలో గిరిజన తండాలకు రోడ్లు మంచినీటి సౌకర్యం తో పాటు తిరుమలగిరి మండలంలోని తాటి పాములగ్రామంలో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్ ఎం పి ఓ బిమ్ సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్ , మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, ఫతేపురం సుధాకర్ చెరుకు



సోమయ్య, ఎర్ర యాదగిరి తాటిపాల గ్రామ నాయకులు నాయిని కృష్ణ తో పాటు మెతుకు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు




నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాదుకు తరలి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులతోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులను సోమవారం నాడు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 9 నెలలు కావస్తున్న నేటి వరకు కూడా సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల బిల్లులను మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారనిఆయన అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని కోరారు ,కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే తమ పార్టీకి చెందిన సర్పంచ్ లను అక్రమంగా అరెస్ట్ చేయిస్తుందని ఆయన అన్నారు అలాగే రైతుల సంక్షేమం కోసం నిర్మించిన రైతు వేదికలు నిరుపయోగంగా ఉన్నాయని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నేటి వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన కోరారు రానున్న కాలంలో సర్పంచ్ ల బిల్లును విడుదల చేయని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరగకుండా చర్య తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచులు దరావత్ దేవా,రవీందర్ నాయక్, బెడిద కరుణాకర్, జాటోత్ రవి శ్రీను నాయక్ ఆకుల వీరయ్య తో పాటు బిఆర్ఎస్ నాయకులు కందుకూరి బాబు నరేష్ యాకూబ్ నాయక్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మిక సంఘం కరపత్రం రిలీజ్

కాజిపేట్ నవంబర్ 4 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని ఏ ఆర్ ఆర్ కాలనీలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు మూడో మహాసభ సందర్భంగా కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది బి కే ఎం యు జిల్లా కార్యదర్శి కార్య లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఉపాధి హామీ కూలీలకు వంద రూపాయలు రోజు కూలి ఇస్తామని చెప్పి ఉ పాధి కూలీలను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని గ్రామీణ ఉపాధి పథకాన్ని మరింత పరిశోధన చేస్తూ అత్యధిక నిధులు కేటాయిస్తామని చెప్పి నామ మాత్రపు నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని రాబోయే బడ్జెట్ సమావేశాలు పూర్తిస్థాయి నిధులు కేటాయించి గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సరియైన కూలి రోజుకు 600 ఇవ్వాలని ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని ఉదయం సాయంత్రం ఫోటోలు తీయడం భావ్యం కాదని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది అదేవిధంగా రాబోయే కాలంలో



తెలంగాణ వేశాకం సంఘం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గ్రామీణ ఉపాధి హామీ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించే విధంగా వేసా కార్మిక సంఘం పోరాడుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో బి కే ఎం యు రాష్ట్ర సం సభ్యులు మద్దెల ఎలేష్ మునిగాల బిక్షపతి బల్లోజు రాజమణి గిరిజన సమైక్య నాయకులు మాలోత్ శంకర్ మహిళా సమైక్య నాయకురాలు రాస మల్ల దీన రాస మల్ల కుమార్ బండ్లు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ సభ్యత్వనమోదులో శేరిలింగంపల్లిని అగ్రస్థానంలో నిలపాలి : కట్ట వెంకటేష్ గౌడ్



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : తెలంగాణలో శేరిలింగంపల్లి నియోజక వర్గాన్ని టీడీపీ సభ్యత్వనమోదులో అగ్రస్థానంలో నిలపాలని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి నియోజవర్గంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ పాల్గొని కార్యకర్తలతో టీడీపీ పార్టీ సభ్యత్వ నవెూదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.100 చెల్లించినవారికి గతంలో ఉన్న రూ.2 లక్షల బీమాను రూ.5 లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000లు ఇవ్వనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందించనుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నమ్ముకొని పనిచేస్తున్నటువంటి కార్యకర్తలకు విద్యా దానం, రక్తదానం, బసవతారకం హాస్పిటల్ ద్వారా అనేకమైన సేవా కార్యక్రమాలు అందిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అంతేకాదు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రపంచ పటంలో పెట్టింది అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడని అన్నారు. శేరిలింగంపల్లిలో ప్రతి గడప తట్టి సభ్యత నవెూదు కార్యక్రమం చేయించి తెలంగాణలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలపాలని కట్ట వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెపు రాఘవులు, కేతవెూదనరావు, నియెూజకవర్గ నాయకులు సుభాషిని,బిఎస్ఎన్ కిషోర్ కుమార్ యాదవ్, స్వప్న చౌదరి, ఏరువా సాంబశివ గౌడ్ వెంకటసుబ్బయ్య, శ్రీహరి యాదవ్,రవి శంకర్,అట్లూరి చిట్టిబాబు, నరేందర్ ముదిరాజ్, రంగారెడ్డి, రామారావు, శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్, పోలిని సుబ్బారావు,శ్రవణ్, శేఖర్ గౌడ్, పి.శేఖర్, దయానంద్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిరప తోటల ను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 04: తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి , ఎక్స్ రోడ్డు తండా గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి శాస్త్రవేత్తలు మిరప తోటలో ఆశించే చీడపీడల నివారణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్త సి.హెచ్.నరేష్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుతం మిరపలో కొమ్మ కుళ్ళు తెగులు మరియు ఎండు తెగులు అశిస్తుందని వాటి నివారణకు రైతులు మేటీరామ్ మరియు పైరోక్లోస్ట్రోబిన్ 3 గ్రా లేదా అజాక్సిస్ట్రోబిన్ మరియు టిబ్యూకొనజోల్ 1.5 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలీ మరియు వేరు కుళ్ళు లేదా ఎండు తెగులు సమస్య నివారణకి ట్రైకోడెర్మా మరియు సుడోమోనాస్ 10గ్రా లేదా ఉధృతి ఎక్కువగా ఉంటే రసాయన మందులు అయినా మెటలాక్సిన్ మరియు మ్యాంగోజీప్ (రెడోమీల్ గోల్డ్) మందును ఒక లీటర్ నీటికి 2ఎంఎల్ చొప్పున లీటర్ నీటితొ కలిపి చెట్టు పాదుల్లో 100 ఎంఎల్ చొప్పున పోయాలి. తామర పురుగులు, నల్లి, తెల్లదోమ అశిస్తుందని వాటి నివారణకు రైతులు ఎకరానికి 50-100 జిగురు అట్టలు(పసుపు, నీలం, తెలుపు రంగులు) అమర్చుకోవాలని తెలిపారు మరియు వేపనూనె 10,000 పి.పి.యం 3 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు, వీటినీ పిచికారి చేసినచో తల్లిపురుగులు గ్రుడ్లు పెట్టకుండా నివారిస్తుంది అలాగే సోలార్ దీపపు ఎరను అమర్చుకున్నట్లైతే అన్నీ రకాల రసం పీల్చే పురుగులు మరియు రెక్కల పురుగులు ఆ వెల్తురుకి ఆకర్షింపబడి, చనిపోతాయి, తదుపరి వాటి నివారణకు జీవనియంత్రణ శిలీంధ్రాలైన బవేరియా బాసియానా మరియు వర్టిసీలియమ్ లెకాని 5 మి.లీ. లీటరు నీటిలో వేప నూనెతో కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా పురుగు ఉధృతిని కొంత వరకు తగ్గించుకోవచ్చున్నారు. రైతులందరూ సామూహికంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం వలన ఇందులో ఆశించే పురుగుల నుండి నివారించుకోవచ్చని తెలిపారు. రైతులందరూ కేవలం రసాయన ఎరువులు మీదే ఆధారపడకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఆనంతరం ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజనల్ ఉద్యాన అధికారి వి. ప్రనిత, రైతులు భూక్య శంకర్, గుగులోతు బాలాజీ, గుగులోతూ హేమ, హాము, భాస్కర్, బాణోతు యాకూబ్, రవీందర్, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాముని నరసింహస్వామి కుటుంబాన్ని పరామర్శించిన బానోత్ నవీన్ నాయక్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలం చిన్నమాడుర్ గ్రామంలో కాముని నర్సింహ స్వామి వారి తల్లి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి . ఆ కుటుంబానికి బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జోగు సోమరాజు,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండె రమేష్, మండల యూత్ నాయకులు పానుగంటి కృష్ణ, చంద్రగిరి సంపత్, ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, అబ్బాసాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 04: తుంగతుర్తి మండలంలోని మాజీ సర్పంచులను చలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన శాంతియుత నిరసన కార్యక్రమానికి వెళుతుండడంతో సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి తుంగతుర్తి పోలీస్ స్టేషన్ కి తరలించారు. మాజీ సర్పంచుల జేఏసీ తుంగతుర్తి మండల శాఖ నాయకులు లకావత్ యాకు నాయక్ మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సింది పోయి శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచుల ఉద్యమాన్ని అణిచివేయడం, సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న ఇంకా బిల్లులు చెల్లించకపోవడం తాజా మాజీ సర్పంచ్లను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బంద రామారం తాజా మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్, గుగులోతు వీరోజీ, వెలుగు వెంకన్న, కేతావత్ పద్మ శంకర్ నాయక్, గుగులోతు వెంకన్న లు ఉన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 04: తుంగతుర్తి మండల కేంద్రంలోని వివిధ గురుకులాలు, ఉన్నత పాఠశాలలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ శ్రీ అలుగుబిల్లి నర్సిరెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటుతో మరోసారి గెలిపించాలని కోరుతూ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని గురుకులాలు ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కే. జంగయ్య గారు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ పక్షపాతి, విద్యారంగం మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి, నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి అయిన ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి లాంటి వారు ప్రస్తుత విద్యారంగ పరిస్థితులలో చాలా అవసరం అని అన్నారు. ప్రభుత్వానికి ప్రశ్నించే వ్యక్తి, నిరంతరం విద్యారంగం బాగు కోసం తపించే వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపాలని అన్నారు.. జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సోమయ్య గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యావ్యవస్థ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆరేళ్లుగా నిరంతరం ప్రభుత్వంతో పోరాడి సాధించారని మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత శ్రమించి ఉపాధ్యాయుల పక్షాన పోరాడతారని హామీ ఇచ్చారు అలాగే పాఠశాలలకు వెళ్లిన సందర్భంలోఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనునిత్యం విద్యారంగా పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల హక్కుల కోసం కొట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి గారి యొక్క పనితీరును గుర్తు చేశారు తప్పనిసరిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపిస్తామని అన్నారు.. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుల్ల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మల్లెపాక రవీందర్, తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు ఎడ్ల గోపయ్య సీనియర్ ఉపాధ్యాయులు అల్లి నాగయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు జోగులూరి దేవరాజ్ గారు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల విగ్రహావిష్కరణ



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 4) మాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కలిసి సోమవారం ఫణిగిరి ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మందల సామేల్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడిన మొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని, ఈరోజు నేను మంచి బట్టలు వేస్తున్నాను అంటే నాయకుడిని అయినానంటే దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని, అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణను సాధించుకుందామని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చాడని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సవరణ చేయడం తప్ప మార్చడం ఎవరి తరం కాదని అన్నారు.నైజాంను తరిమికొట్టిన గడ్డ తుంగతుర్తి అని, మారోజు వీరన్న, చాకలి ఐలమ్మ కొమరం భీములు ఆనాడే సామాజిక న్యాయం కోసం పోరాడారని , ఈ మట్టికి విప్లవ నేపథ్యం ఉన్నదని అన్నారు.హరిజనులను ఆనాడ యాదగిరిగుట్ట ముట్టుకోవద్దు అంటే హరిజనులందరిని గుంపుగా గుడిలోకి తీసుకొని పోయి ఆరూరి రామచంద్రారెడ్డి ఆనాడే సామాజిక ఉద్యమం చేశారని, తుంగతుర్తిని వెనుక వెనుకబడేసారని, బడుగు బలహీన వర్గాల కోసం వెయ్యి రెండు కోట్ల తోటి తుంగతుర్తి నియోజకవర్గానికి ప్రాజెక్టులు తీసుకువచ్చానని, తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలబెడతానని,సీఎం రేవంత్ రెడ్డి 40 శాతం విద్యార్థులకు డైట్ చార్జీ పెంచి ఎంతో మేలు చేశారని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఈరోజు నేను ప్రజా ప్రతినిధిగా ఉన్నామంటే దానికి కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అని మహాత్మ జ్యోతిబాపూలే ఇచ్చిన సామాజిక పోరాట పటిమ వలన జరిగిందన్నారు తెలంగాణ ఏర్పాటు అయిందంటే దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆయన ఇచ్చిన హక్కులు ఆర్టికల్స్ అని, ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగనన చేసి ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వారికి అభివృద్ధి చేసే ఉద్దేశంతోటి ప్రజా ప్రతినిధులు కూడా ఎంతమంది సర్పంచ్లైన వాళ్ళు ఆర్థికంగా వెనుకబడి ఉండటం వలన వారు వివరాల తెలిస్తే వారిని కూడా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది కాబట్టి కులగనులలో ప్రజా ప్రతినిధుల కాలం ఉంచబడిందని తెలియజేశారు. ఏపూరి సోమన్న మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆరోజే మహాత్మ జ్యోతిబాపూలేను గురువుగా సేకరించారని అన్నారు.విగ్రహం నిర్మాణం కోసం కృషి చేసిన ఎర్ర రాంబాబు మాట్లాడుతూ ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోనాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, ఆలకుంట్ల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, రాంపాక ఐలయ్య, మద్దెల మల్లయ్య ,ఎర్ర యాదగిరి,టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంపాల రాజేష్, గండమళ్ళ వినోద్ కుమార్,ఎర్ర రామ్మూర్తి, జంపాల మధు,ఈ కార్యక్రమానిర్వహకులు తిరుపతి, కమిటీ సభ్యులు, ఫణిగిరి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ సి బ్లాక్ లో హాస్టళ్లు నిషేదించాలని కాలనీ వాసులు ర్యాలీ




నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ శ్రీరాం నగర్ "సి" బ్లాక్ కాలనీలో హాస్టల్స్,ఓయో ఏర్పాటును నిరసిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా కాలనీ అధ్యక్షుడు దిండి లక్ష్మయ్య మాట్లాడుతూ కమర్షియల్ హాస్టల్స్ ఏర్పాటు వల్ల కాలనీలో నివాసం ఉండే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. తాగడానికి నీరు సరిపోవడం లేదని, డ్రైనేజి సమస్య ఏర్పడుతుందని అన్నారు. హాస్టల్స్ లో ఉండే వారు రాత్రుల్లో తాగి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, గొడవలు, దొంగ తనాలు జరుగుతున్నాయని, మత్తు పదార్థాలకు అలవాటు పాడి కాలనీలో ఇబ్బందులు సృష్టిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ సమస్యతో పాటు పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. హాస్టల్స్ ఏర్పాటుకు కాలనీ వాసులు తమ ఇండ్లను హాస్టల్స్ కు ఇవ్వొద్దని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు కూడా పూర్తి మద్దతునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్,జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్త, ట్రెజరర్ భూపాల్ రెడ్డి, శ్రీరామ్ నగర్ ,"ఏ" బ్లాక్ అధ్యక్షులు శివ, నర్సింహా చారి,జైపాల్ రెడ్డి,సంజీవ రెడ్డి,జియాఉద్దీన్,నబి,వంశీ,గోపాల కృష్ణ,రాము,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన రూబీనా బేగం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది ఐయితే వైద్య చికిత్స నిమిత్తం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది.ఈ క్రమంలో ఆమెకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 60,000/- అరవై వేల చెక్కును సోమవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్భందువునిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మారబోయిన



రాజు యాదవ్,చింత కింది రవీందర్ గౌడ్, ప్రసాద్, కాశినాథ్ యాదవ్ ,మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్, శశాంక్, పవన్, శ్రావణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టోల్ గేట్ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు..

(నమస్తే హైదరాబాద్ ): టోల్గేట్ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు అయిన ఘటన దేవరుప్పులలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి కొడుకుకు టోల్గేట్ సిబ్బంది టోల్ రుసుము వేసారు. అయితే నేను లీడర్ ను నా కొడుకుకే టోల్ వేస్తావా అంటూ సిబ్బంది వికాస్ అనే వ్యక్తిపై దాడి చేసి గాయపరిచారు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఫతేనగర్ లో రఘు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనం





కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్): ఫతే నగర్ లో సదర్ సమ్మేళనం ఉత్సవాలు రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సదర్ అంటే ప్రధానమైనది అని అర్థం. యాదవ సామాజికవర్గం ఒక ప్రధాన ఉత్సవంగా ఈ సదర్ సమ్మేళనం నిర్వహించుకుంటారు. తెలంగాణ ప్రభుత్వం సదర్ పడుగను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ జి.ఓ విడుదల చేయడంతో యాదవ సోదరులు కొత్త ఉత్సాహంతో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. దీపావళి రెండో రోజు నిర్వహించే ఈ వేడుకలను వీక్షించేందుకు జనాలు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ కార్ర్యమంలో దున్నపోతుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్ర్యమంలో ఆర్.కె రాజు పటేల్, కె.రాము ముదిరాజ్, మల్లేష్ యాదవ్, సతీష్ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

## కబడ్డీ లీగ్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న హెచ్.కె.ఎల్ సిఈఓ వంశీ



కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్ ): ఈ నెల 2, 3 తేదీలలో పల్లవి మోడల్ హై స్కూల్ లో నిర్వహించిన హిందుస్తాన్ కబడ్డీ లీగ్ టోర్నమెంట్ లో 27 బృందాలు పాల్గొన్నాయి. అందులో పయిల్వాన్ క్లబ్ బృందం విజేతగా నిలవగా, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వంశీ కబడ్డీ అకాడమీ బృందం రన్నరప్‌గా నిలిచింది. ఈ సంధ్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల బహుకరణ కార్యక్రమంలో పల్లవి మోడల్ హై స్కూల్ మరియు భాగ్యనగర్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ డొల్ల మల్లేష్, మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి రవీందర్ రావు, హిందూస్తాన్ కబడ్డీ లీగ్ సిఈఓ వంశి లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. కబడ్డీ ఆటలో విజేతగా నిలిచిన బృందాలను ప్రశంసించారు. ఈ సంధ్భంగా మల్లేష్ డోల్లా మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం అనేది ఆరోగ్యానికి మంచిది, అంతేగాక టీమ్ వర్క్, క్రమశిక్షణ వంటి విలువలను పెంచుతుందని అని పేర్కొన్నారు. అనంతరం సురభి రవీందర్ రావు మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి సహాయపడతాయని, కబడ్డీ వంటి సాంప్రదాయ క్రీడల ప్రోత్సాహం అవసరమని అన్నారు. సిఈఓ వంశి మాట్లాడుతూ గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలియచేశారు. ఇలాంటి పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించి యువతలో ఉన్న ప్రతిభను వెలికితేయడంలో తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. పయిల్వాన్ క్లబ్ ఫౌండర్ నక్క నాగరాజు తన బృందం అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచినందుకు హర్షం వ్యక్తం చేశారు. అంతేగాక బృందం సభ్యులకు 10వేల రూపాయలు అందచేశారు. అనంతరం టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన పయిల్వాన్ క్లబ్ టీమ్‌కు విజేత ట్రోఫీ, వంశీ కబడ్డీ అకాడమీ టీమ్ కి రన్నర్ ట్రోఫీని అందచేయడం జరిగింది

## కార్పొరేట్ విద్య కన్నా.. ప్రభుత్వ విద్య మిన్న



**ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు**

**ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఉపాధ్యాయుడిని అయ్యాను**

**కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు**

**ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్**

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 04: తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని ప్రతి ఒక్కరూ భావిస్తారు. అందుకోసం ఎంత డబ్బు అయినా వెచ్చించేందుకు వెనుకంజ వేయరు. దీంతో అనేక ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఫలితంగా ప్రతి ఒక్కరూ కార్పొరేట్ విద్య కోసం వెంపర్లాడుతున్నారు. అయితే, ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మాత్రం కార్పొరేట్ విద్యకు పూర్తి విరుద్ధం. అందుకే తన బిడ్డను తాను విధులు నిర్వహించే మండల పరిధిలోని వెంపటి మండల ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పేరు మల్లెపాక రవీందర్. తుంగతుర్తి మండల పరిధిలోని వెంబడి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన తన కుమార్తెను ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. దీనిపై ఆయన స్పందిస్తూ... నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఉపాధ్యాయుడిని అయ్యానని అన్నారు. చదువు మాత్రమే జీవితంలో గొప్ప మార్పు తెస్తుందని నమ్మిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. నా ఆరాధ్య దైవం, నాకు ఆదర్శం అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం నాలో ఇమిడి ఉన్నది కాబట్టి నేను నా బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తెలియజేస్తూ.. ప్రభుత్వ పాఠశాల విద్య గురించి గొప్పగా వివరించారు. లక్షల రూపాయలు డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాలయాలకంటే.. ప్రభుత్వ పాఠశాలలోనే మంచి బోధన లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను చాలామంది తల్లిదండ్రులు చులకనగా చూస్తారని, డబ్బులు పెట్టినంత మాత్రాన కార్పొరేట్ విద్య మంచిదని గుడ్డి నమ్మకంలో ఉన్నారన్నారు. కార్పొరేట్ విద్యా కన్నా ప్రభుత్వ విద్యలో రాణించినవారు చాలామంది ఉన్నారన్నారు. తాను ఈ స్థాయికి ఎదిగాను అంటే అది కేవలం ప్రభుత్వ పాఠశాల చదివే అని తెలిపారు. కాగా తన బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఎంతోమంది హృదయాలను గెలుచుకున్న రవీందర్ సార్ ను గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 4) కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని డి-కొత్తపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల పెన్నిధి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో సోమవారం తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి 32 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, చింతిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యలమకంటి సోమన్న, పసుపులేటి వెంకంట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు, కొండ మల్లేష్ యాదవ్, టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోలిపాక సాయి కుమార్, పరుషరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు గైగుల లింగయ్య, లింగాల అంజయ్య, దేవరకొండ మల్లయ్య, పడిశాల నాగేష్, దేవరకొండ కిరణ్, లింగయ్య, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దందోల్ మహేష్, నరహరి, రమేష్, లలిత, రేకేష్, నరేష్, రాజీవ్, పడిశాల బుచ్చి రాములు, చంద్రమౌళి, వెంకన్న, శేఖర్, రవి, అనంతొజు రవి, పెరమండ్ల చంద్రయ్య, పురుషోత్తం, గుండ్ల రత్న, జాటోతు కవిత, పడిశాల వెంకన్న, మొదల మహేష్, మాలోతు మంగయ్య, హరి, కొండ శ్రీరాములు, కాత వీరయ్య, రాజేష్, బలికి కిష్టయ్య, మల్లయ్య, దేవరకొండ కిరణ్, పడిశాల రఘు, అనంతోజు పోతులూరు, మాలోత్ దసురు, ఉన్నారు.

## 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆగిన నిర్మాణం వెంటనే చేపట్టాలి

### తుంగతుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 4: తుంగతుర్తి నియోజకవర్గకేంద్రం లో గత మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గారి ప్రభుత్వం లో అప్పటి తుంగతుర్తి శాసనసభ్యులు గౌ.శ్రీ.డా.గాదరి కిషోర్ కుమార్ అన్న ప్రతి పాదనలో 100పడకల ఆసుపత్రి 45కోట్ల రూపాయలతో



మంజూరి చేసి అప్పటి మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్ల చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే హడాఉడిగా పనుల ప్రారంభం చేపట్టి ఆరంభ శూరత్వం లాగ చేసి మధ్య లోనే పనులు ఆపేశారు. 8నెలలలైన తిరిగి పనులు ప్రారంబిచనందున మండల బిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో తుంగతుర్తి మేయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి గేటుముందు మోకాళ్ళ పై నిలబడి నిరసన తెలియ చేస్తూ ఆగిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి లో మందుల కొరత డాక్టర్ల కొరత నివారించాలని డిజిటల్ ఎక్స్రే అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని నిరసన తెలియ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచ అయిన 100పడుకల ఆసుపత్రి నిర్మాణం మధ్యలో ఆగి పోవడం వలన ప్రజలు నిరాశకు గురౌతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు ,గాజుల యాదగిరి, కొండగడుపుల నాగయ్య, జెక్కి సతీష్, తుం బిక్షం, అబ్బగాని ఉప్పలయ్య, గుండగాని నరసయ్య,నరేష్ నాయక్, గోపగాని శ్రీనివాస్ ,ఉప్పుల నాగమల్లు, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య,పోలేపాక సోమయ్య, గునిగంటి యాదగిరి,గుండ్ల వెంకన్న, మాన్సింగ్ నాయక్, పులుసు ఉప్పలయ్య, కొల్లూరి మహేందర్, మల్యాలా రాములు,జటంగి రవి, గుగులోతు రవి నాయక్,అన్నెబోయిన సురేష్, తునికి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు బిల్లులు చెల్లించాలని అడిగినందుకు అక్రమ అరెస్టులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) గత ప్రభుత్వం హయాంలో సర్పంచులు చేసిన పనులకు ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న గ్రామపంచాయతీ బిల్లులు ఇంకా చెల్లించకపోవడం తాజా మాజీ సర్పంచులకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి తెలిపారు. గాంధీయ మార్గంలో సచివాలయం ముందు చేయతల పెట్టిన నిరసన దీక్షకు పోలీసులు అడుగడుగునా అడ్డు తగిలి అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. దేవరుప్పుల మండలంలో మాజీ సర్పంచులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..